SG No M. 2156

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions, (Hyderabad Dn)

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

౧౦౩౧౩ **GOLKONDA PATRIKA.**

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర జ్యేష్ఠ శు|| ౭ బుధవారము (**4-6-30** | సంచిక ౭

ప్రకటన.

39 హైద్రాబాదు రెడ్డి హాస్టల్ విద్యార్థి వేతనములు

"ప్రస్తుతము వేతనములు పొందువారికి ముందు పొందగోరు విద్యార్థులకు సూచన"

కమిటీ తీర్మానము ప్రకారము ప్రతి సంవత్సరము వేతనములకై మొదటి తూరి అమర్దాదు నెల ౧౫ తేదీలోగ రెండవతూరి దై నెల ౧౫ వ తేదిలోపల దరఖాస్తులు కార్యదర్శి పేరట పంపవలయును, ఇట్టి వేతనము ఒక సంవత్సరము నకు లేక ఆరు మాసముల కొరకివ్వబడును. రెండవసారి కావలయునన్న తిరిగి పై చెప్పిన తేదులలో దరఖాస్తుల నంపుకోవలయును. పై తారీఖులు గాక ఇతర తారీఖులలో దరఖాస్తుల నంపిన అవి తీసుకొనబడవు. దరఖాస్తు ఫారము లు రెడ్డి హాస్టలు హౌసుమాస్టరు వద్ద దొరకును.

నరసింహారెడ్డి
For రెడ్డి హాస్టల్ కార్యదర్శి.

ఇష్తెహారు హరాజు

మహకమే అవ్వలు తాలుకుదారీ జిలే మెదకు

బఇజ్లాసు మౌల్వీ మీర్ ముహమ్మద్ ఖాన్ సా॥ అవ్వలు తాలుకుదారు.

ఇందువలన సమస్త జనులకు తెలియ పరచుట యేమనగా అందోలు తాలూకాలోని ఈ క్రింద వివరింపబడిన గ్రామాదుల భూములు (అరాజీయాత్) ఫతేనహర్ (కాలువ) క్రింది ఖారజు అజ్ ఖాతా, పొరంబోకు, గాయరాన్ వింజంతే ఫతేనహర్ క్రింద సేద్యానుకూలమగు భూముల యొక్క ఖబుజా హక్కు మహకమా హాజాలో తేది ౭ అమర్దాద్ సన్ ౧౩౩౯ ఫసలి నేబారా హరాజు చేయబడును కోరికగలవారు నిర్ణయ తేదిన పగలు ౧౧ గంటలకు మొకాం సంగారెడ్డి హెడ్ వర్క్సు [తాలూకా మెదకు) ఇజ్లాసు జిల్లాపై హాజరు అయ్యి సవాల్ చేయవచ్చును,

నంబరు	గ్రామం	నంబరు	గ్రామం
౧	నాగసాన్ పల్లి	౪	గాంధార్ పల్లి
౨	కొత్తపల్లి	౫	కుర్తివాడ
౩	పోడ్చిన్ పల్లి	౬	ఇల్వారం
		౭	ఎల్గపూర్

ఎక్కువ రొక్కముపై ఎవరి సవాలు గాగలదో వారిపేరట నేబారా అమల్ కాగలదు. హరాజు కాబడిన రకము వెంటనే దాఖల్ చేయవలయును, లేని తీరుతు జాబితా ప్రకారం కార్యవాయి చేయుటం కాగలదు. ఒక వేళ భూముల పరిశీలన కొరకు ఇష్టపడిన తహశ్శీలు ద్వారా పరిశీలన చేయవచ్చును హరాజు అయిన తమపరి భూములు కొన్నవారు సన్ ౧౩౪౦ ఫసలీ కొరకు పై భూములు ఆబీ ఫసలు సేద్యము చేయవలసియుండును. కాలువనుండి నీటి సప్లై చేయబడును. ఒకవేళ భూములు పడావ వుంచబడిన యెడల బిలా తెహాజు పడా వరకం ఖాయపరుచబడును. పంబసువారీ పట్టిక హరాజు దినమున తెలిసికొనవచ్చును.

అవ్వలు తాలుకుదారు.

ఆంధ్ర దేశ వార్తలు

వందలకొలది జనులకు కఠిన శిక్షలు

సత్యాగ్రహము ముదిరి పోవుట

ఆంధ్ర పత్రికలనుండి ధరావతు కోరబడుట

గాంధీజీ దళములోని శ్రీయుత ఎర్నేని సుబ్రహ్మణ్యంగారికి శిక్ష.

ఒక సంవత్సరం విడిశిక్షను

మంగళగిరి, మే ౨౭——విలువచేయవలసిన ఒక గ్రామములో 3 వ తేది అరెస్టుచేసిరి అహమ్మదాబాదునుండి మార్చినెల ౧౨ వ తేదిన గాంధీమహాత్మునితో బయలుదేరిన ౭౨ మంది వలంటీరులలోను ఆంధ్రవలంటీరు యితడొక్కడే. ఫి కో ౧౦౭ క్రింద ఏలూరు డిప్టీ మేజస్ట్రేటు యితనికి ఒక సంవత్సరం విడిశిక్షను వేసెను. మహాత్ముని అజ్ఞానుసారము ఆంధ్రదేశము ప్రచారము చేయుటకు యితడు దండి నుండి యిచటికివచ్చెను. శ్రీ ప్రె

రాజీనామాలు

మారిసర్వోత్తమరావుగారు గాంధీగారి అరెస్టుచేసినందులకుగాను తమ యం. యల్ సి. పదవికి రాజీనామా నొసంగిరి

జమీందారు శ్రీ పైడా వెంకటనారాయణగారు కొకినాడలో ఫస్టుక్లాసు ఆనరరీ మేజస్ట్రేటు పదవిని త్యజించిరి.

చెన్నపట్టణ సత్యాగ్రహుల శిక్షలు

శ్రీమతిదుర్గాబాయమ్మగారిసందేశము

నిరాహారదీక్ష హెచ్చరిక

చెన్నపురి సత్యాగ్రహ శాఖకు నాయకురాలయిన శ్రీమతి దుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు జ్వరమువలన బాధపడుచుండియు సత్యాగ్రహ ప్రచారము కొరకు వాలాజాపేట ఆర్కాటులకు వెళ్ళిరి అచ్చట చుట్టుప్రక్కల గ్రామములనుండి ౧౦౦౦౦ వేలకు పైగా జనులు గుంపులుగ గూడి యామె యుపన్యాసములను వినుటకు వచ్చియుండిరి దుర్గాబాయమ్మ గారును ఈ క్రిష్ణయ్యరుగారు యుపన్యసించిరి రాత్రి ౯ గంటలకు ఆర్కాటులో నుపన్యసించిరి సభ యయిన పిదప రాత్రి ౧౧ గంటలకు మోటారులో దుర్గాబాయమ్మగారు ప్రయాణము చేయబోవుచుండగా పోలీసువారామెను అరెస్టుచేసి ౧౧౭ ఐ. పి. సి. సెక్షను క్రింద జైలులో నుంచిరి ౨౬ వ తేది సిమెను స్పెషలులో విచారణచేసి యామెకు ౯ నెలలు విడిశిక్షను విధించిరి

వీరితోపాటు అరెస్టుచేసిన శ్రీ యారు క్రిష్ణస్వామిగారిని జనాబ్ ఒవేముల్లా సాహెబుగారిని గూడ వచ్చుటనే విచారించి చెరి ౧౮ నెలల కఠినశిక్ష విధించిరి

ఉదయమున సత్యాగ్రహులు

ఉపవాసము చేసిరి.

ఈమె నిర్బంధనవార్త వినినయంత చెన్నపురి ఉదయవనములోనున్న సత్యాగ్రహులందరును ౨౪ గంటలు నిరాహారులై యుండుటకు నిశ్చయించుకొనిరి.

నూతన సర్వాధికారి

దుర్గాబాయమ్మగారి స్థానే ఈ. కృష్ణయ్యరుగారు సర్వాధికారిగా నుండవలయునని వారు నియమించిరి ఈ కృష్ణయ్యరుగారు లిప్పుడు ద హెూర్డింగులో నున్నారు. కొన్నిక వారి స్థానమున వేలం సుబ్రహ్మణ్యముగారు దళాధిపత్యమును వహించుదురు.

ప్రొఫెసరు

బులుసు రామజోగారావుగారు

కొరానాపమునకున్న వి. యల్. శాస్త్రి గారి గృహమున (తిరువళిక్కేణిలో) నుండిన వ్యాయామ ప్రవీణ బులుసు రామజోగారావుగారిని ౨౫ వ తేదిని ఉదయము ౧౦౪ గంటలకు పోలీసువారు అరెస్టుచేసి కారులో వారిని ఠాణాకు తీసికొని పోయిరి వీరు ౧౪౪ వ సెక్షనుకు విరుద్ధముగా ప్రవర్తించి యుక్రమ సమావేశమును జరుపుటకుగా నిందితు లయిరి. ౨౬ వ తేదిన ఎగ్మోరులో నున్న వి. దొరస్వామి మొదలియారుగారు వీరిని మర్నా వెంకటాద్రి, పి. రామమోహను, మరి ౧౭ గురిని విచారించిరి ఇందు ౧౧ వ ముద్దాయి యగు దొరస్వామి మొదలియారుగారు సత్యాగ్రహ దళములోనివారు కారని ముద్దాయిలు చెప్పిరి కావున వారిపై కేసు తీసివేసిరి రామజోగరావుగారికి వయస్సెంతయని యడుగగా వారు మోహాభ్యాసము చేత ౨౫ వ సంవత్సరమునుండియు వారికి వయసే లేదని పల్కిరి ముద్దాయిలు క్రాసుచేయలేదు. రామజోగరావుగారి మీద ౧౧౭ క్రిందను, మిగిలిన పదిమంది మీదను ౧౪౪ ఐ. పి. సి. క్రిందను కేసుచేసిరి. ముద్దాయిలును, "మేము నిర్దోషులము" అనిరి కావున ౨౭ వ తేదికి కేసు వాయిదా వేయబడినది.

నగర ప్రముఖులకు ౧౪౪ క్రింద

నోటీసులు

౨౬ వ తేది యుదయము ౧౧ గంటలకు ఆంధ్ర పత్రికా సంపాదకులు శ్రీయుత చల్లా శేషగిరిరావు పంతులుగారికి పోలీసు యుద్యోగి యొకరువచ్చి ౧౪౪ క్రింద నోటీసు నిచ్చెను ఇట్టి నోటీసె నగర ప్రముఖులు ౪౫ గురకు గూడ నిచ్చినట్లు తెలియుచున్నది వారిలో డి. బి. ఆర్. యస్. ఆరోగ్యస్వామి మొదలియారుగారు వి. రామదాసు పంతులు యం. యల్ ఏ గారు యం. యస్ సుబ్రహ్మణ్యము గారు మున్నగువారున్నారు నోటీసులోని విషయములు నిన్నటి పత్రికయందు ప్రకటితమయినవి

మదరాసు శాసనసభ

అగస్టు సెప్టెంబరులలో ఎన్నికలు

లోకలు మునిసిపలు సంఘములలో సభ్యత్వమునకు గాను సత్యాగ్రహవ్యాప్తి కారణముచేత నెందరో సభ్యులు రాజీనామా నిచ్చిరి ... శాసనసభాసభ్యులును చేరియున్నారు జనరలు ఎలక్షనులు ఎప్పుడు రానున్నవో తెలిసికొనుటకు చాల ప్రయత్నము జరిగినది దొరతనమువారీ సంవత్సరమున నొక ప్రకటనమును త్వరలో చేయుదురని తెలియుచున్నది బహుశః ఎలక్షనులు ఆగస్టు చివరనుగాని సెప్టెంబరు ఆరంభమున గాని జరుగునట్లున్నది

పత్రికా శాసనము

గుంటూరు దర్బారు పత్రిక

గుంటూరులో దర్బారు పత్రికా సంపాదకులగు పి. రామమూర్తి గారికి పత్రికా శాసనము క్రింద రు ౧౦౦౦ లు ధరావతు కోరిరి ఇందులకు కారణము ఈ పత్రికలో ప్రకటింపబడుచున్న విషయములే.

కేసరి పత్రిక

పూనాలోని కేసరి పత్రికను రు ౨౦౦౦ లు ధరావతు కట్టమనిరి కేసరి మరాఠా సంస్థ అధరావతును కట్టెను

అలహాబాదు కాంగ్రెసు బుల్లెటిను

అలహాబాదు లాజర్నలువారు ఇంకమీదట అలహాబాదు బుల్లెటీనును ముద్రింపమని తెల్పిరి. కారణమేమనగా ప్రభుత్వమువారి దగ్గరనుండి అట్లు ముద్రింప రాదని హెచ్చరిక వచ్చినట

అభ్యుదయ ముద్రాలయము సోదా

రాయిచేరిలో అరెస్టుచేసిన రఫీ. అహమదుగారు ౧౪౪ ఉల్లంఘించిరని రుజువుచేయుటకు కావలసిన కాగితములను చిక్కించుకొనుటకు అభ్యుదయ ముద్రాలయమును పోలీసువారీనాటికి సోదాచేయుచున్నారు

బెజవాడ

డాక్టరు వి. హనుమంతరావు వేలూరి సుబ్రహ్మణ్య శాస్త్రి మూకల వీరరాఘవయ్యగార్ల నిర్బంధములు

౧౮ నెలల కఠినశిక్ష వేయబడుట

బెజవాడలో, డాక్టరు వెలిదండి హనుమంతరావు పంతులు, వెల్లంకి పూర్ణచంద్రరావు చౌదరి, దేము వెంకట దుగ్గామల్లి ఖాజుసశర్మ గల్లి రాజగోపాలం గార్లు అరెస్టు చేయబడి బెజవాడ జాయింటు మేజస్ట్రేటు కోర్టులో విచారించ బడిరి నల్గురిమీద కేసులు విడివిడిగా విచారించ బడెను నాలుగు కేసులలోను పోలీసువారే సాక్ష్యము నిచ్చిరి క్రాసుపరీక్ష డిఫెన్సులను ఎవరు పెట్టుకొనలేదు వృత్తి యేమని, మేజస్ట్రేటుగారడిగిన ప్రశ్నకు హనుమంతరావు పంతులు గారు "మహాత్ముని వారి నౌకరును" అని సమాధాన మొసంగిరి పూర్ణచంద్రరావుగారు, మల్లిఖార్జున శర్మగారు "కాంగ్రెసు ఆదేశములను ప్రచార మొనర్చుట" తమ వృత్తి యనిరి

నలుగురికి ౧౮ నెలల వంతున కఠినశిక్ష విధించ బడెను. హనుమంతరావు పంతులుగారికి 'బి' క్లాసు. మిగిలిన వారిక 'సి' క్లాసు

సీతానగరం కాంగ్రెసు పత్రిక

౨౦౦౦ ధరావతుకోరుటవల్ల ప్రెస్సు నిలిపివేయబడుట

సీతానగరము సత్యాగ్రహాశ్రమములో ప్రకటింపబడుచున్న కాంగ్రెసు పత్రికాసంపాదకుడగు శ్రీయుత క్రొవ్విడి లింగరాజుగారికి శిక్ష వేయబడినందున రాజమహేంద్రవరము వాస్తవ్యులగు శ్రీయుత పాలకోడేటి సూర్యప్రకాశ రావుగారు నేను తూర్పుగోదావరి జిల్లా మేజస్ట్రేటుయొద్దకు వెళ్లి గౌతమీ ముద్రాలయమునకు కీపరుగాను కాంగ్రెసు పత్రికకు సంపాదకుడుగను డిక్లరేషను యిచ్చెదనని తెలుపగా ముద్రాలయమునకును పత్రికకును ౨౦౦౦ ధరావతును కోరిరి సూర్యప్రకాశరావుగారు ధరావతు కట్టుటకు సమ్మతింపక పత్రికను ప్రెస్సును మూసివేసి ప్రకటించెదనని తెలిపిరి

అరెస్టుచేయబడిన ఒక వలంటీరుకు

ఎలక్ట్రికుషాకు తగులుట

గొప్ప సంక్షోభము జనించుట

బొంబాయి లోవడాలాలో నిర్బంధింపబడిన వలంటీరులలో నొకడు ఆచటిలేగ అవరణలోని ఒక గొట్టపు చేయివేసెను వెంటనేఎలెక్ట్రికు షాకు తగులుటచే నతడు స్మృతి తప్పిపోయెను. అతడు మృతినొందెనను వార్త వెంటనే నలు ప్రక్కలను వ్యాపించుట చాలసంక్షోభము కలిగెను అకలవరముగా మేజస్ట్రేటు యిచ్చటకు వచ్చెను అతనివెంట కొందరు వలంటీరులుగూడ వెలుపలకు వచ్చిరి అనలరెండ్రుల మరలలో పలికివెళ్లగా పోలీసువారు రానియలేదు. మహాత్ముల నివసిరకే అరెస్టుచేసిరని వారు చెప్పినను గూడ వారిని లోపలికి రానియలేదు మరికొంతసేపటికి ఎలక్ట్రికుషాకు తగిలిన వలంటీరునకు మరల స్మృతి వచ్చినది అతిగారలో అప్పుడు ఆక స్మికముగా విద్యుచ్ఛక్తి ప్రవేశించియుండును. అసలు ఆ వలంటీరునకు తెలియక గొట్టపై చేయివేసెను.

పండిత మోతీలాలు నెహ్రూ

పండిత మోతీలాల్ నెహ్రూగారిప్పుడు ఢిల్లీలోనున్నారు మరి రెండురోజులకు టనే యుందురు

గోలకొండ పత్రికా సంపాదకులకు,

అయ్యా,

రాజశ్రీ ప్రతాపరెడ్డిగారు మీ పత్రికలో రెడ్డి బాలికా వసతి గృహమును గురించి వ్రాసిన వ్యాసమునుచదివి మిక్కిలి ఆనందించితిని. ఇప్పుడు మన రెడ్డి బాలికల అభివృద్ధికై చేయనున్న ఈ కృషి మిక్కిలి శ్లాఘనీయము. కాబట్టి ఇట్టి బాలికా వసతి గృహమును ప్రారంభించిన నేను నా కోడలను తక్షణమే విద్యకొరకై మీ వసతి గృహమునకు పంపగలను. ఇట్లే మా రెడ్డి సోదరులందరు తమ బాలికలపంపి ఈ రెడ్డి బాలికా వసతిగృహమును శీఘ్రముగా స్థాపించునటు చేయుదురని నమ్ముచున్నాను, రాజశ్రీ ప్రతాపరెడ్డి గారు దీనిని నా కోరకాన్సుగా భావించి రిజిష్టరు చేయుదురని నమ్ముచున్నాను.

ఇట్లు

జమ్మికుంట పోష్టు
హుజూరాబాద తాలూక
కరీంనగర్ జిల్లా

తమ విధేయులు
పి. రఘుపతిరెడ్డిగారు దేశముఖు
వీణవంక

[పి. రఘుపతిరెడ్డి గారు మొట్టమొదటనే తమ బాలికను పంపుటకు సిద్ధముగా నుండినందులకు వీరిని మేము మిక్కిలి అభినందించుచున్నాము. తక్కిన రెడ్డి యువకులు గూడ తమ సోదరీమణుల నిట్లే పంపి రెడ్డి బాలికా వసతిగృహమును త్వరలోనే స్థిరస్థాయిగా స్థాపించునట్లు చేసెదరు గాక!]

గో, సం.]

రంగూను కూలీల కలహము

పలువు రాంధ్రుల కపాయము

౫౦ గురు గాయములు ముగ్గురు మరణించుట

నేడు బర్మీయులకును ఆంధ్రులకును చాల తీవ్రముగ కొట్లాట జరిగెను. పడవహాగీల సమ్మె యిటీవల జరిగినపుడు తాత్కాలికముగ నియమింప బడిన బర్మా హాగీ వారికిని నిన్న నే పనిలోచేరిన ఆంధ్ర హాగీలకును కలహము ఏర్పడెను. పనిలోనుండి తొలగింపబడిన బర్మా హాగీనారు యింట్లోకి పోయి కొట్టి తోడుకొని వచ్చి వారిని కొట్టి ఎవరు మొక్కుచున్నది చేసి దేవునివద్ద పనిలోనికి పోవుచున్నవారి నెదురుకొన టకై పోవుచుండిరి. ఆంధ్రులలో ౫౦ గురు గాయపడిరి. ఈ కొట్లాటలో ముప్పదినలుగురికి ఆహాము కలిగెను. వారిలో పెక్కండ్రు ఆంధ్రులు. నీరు, విరిచిన పోలీసువారిని దవాఖానలలో చేర్చుచున్నారు.

మధ్యాహ్నము నకు ౧౦ గంటలకు గాయములు తగిలినవారు ఒక యిద్దరు చనిపోయెను, ఒక ఆంధ్రుడు చనిపోయెను గాయపడెను, పదియుండి పుత్రయులు మిగిలినవారందరు ఆంధ్రులు. ఇద్దరు ఆంధ్రులు గాయపడినవారు చనిపోయిరి.

చాల దుకాణములు మూయబడినవి. షాపులపై రాళ్లు పడినవి అనేక రిక్షాలు, మోటారు బండ్లు కూడ చెడిపోయినవి.

ఆంధ్రవిశ్వ విద్యాలయము

విశాఖపట్టణమునందే ప్రధాన

కార్యాలయము యుంచబడును

క్రొత్త సంవత్సరమునుండి విశాఖపట్టణములో ఆంధ్ర విశ్వవిద్యాలయము ప్రధాన కార్యాలయమును విశాఖ పట్టణమునందు కొత్త జిల్లా నగరమునందుగాని చేయటకు అసత్యమని తేలుచున్నది. విశాఖ పట్టణమునందే ప్రధాన కార్యాలయము నుండవలయుననియు, ఆంగ్లేయుల లోని భవనములను నిర్మించు వరకు అద్దె ఇంటిలో కార్యాలయము నుంచవలయుననియు ప్రభుత్వమువారు నిశ్చయించిరి.

చెన్నపురి శిక్షలు

బులుసు రామజోగరావుగారికి

౬ నెలలు కఠినశిక్ష

తక్కిన పదుగురు సత్యాగ్రహులకు

౩ మాసములు కఠిన శిక్షలు

౨౮ వ తేదీ ఎగ్మూరు పోలీసు కోర్టునందు శ్రీ ఏ. దొరస్వామి మొదలియారుగారు చెన్నపురియందు ౨౩ వ తేదీ శాసనోల్లంఘన మొనరించిన శ్రీ మహరాజ వెంకటాద్రి పి రామమోహనరావు ప్రభృతులగు పదుగురు ౩ నెలలు కఠినశిక్షయు, శ్రీ బులుసు రామజోగరావుగారికి ౬ మాసముల కఠినశిక్షయు విధించిరి.

విచారణ ప్రారంభమగుటతోడనే మేజస్ట్రేటుగారు ముద్దాయిలు ఏమైన ప్రశ్నలడుగదలచిరా యని ప్రశ్నింపగ ముద్దాయిలందరును ప్రశ్నింపగ దలచలేదనిరి.

శ్రీ బులుసు రామజోగరావుగారు మాత్రము తాము లిఖిత పూర్వకముగా వాఙ్మూలము గావించుకొనిరి.

గాంధిమహాత్ముని సాక్షి

మేజస్ట్రేటు ముద్దాయిల తరపు సాక్షులెవరైన గలరా యని యడిగెను. ౧౦ వ ముద్దాయి శ్రీ ఒచ్చిభొట్ల గారు తమకు గాంధిమహాత్ముడు సాక్షి యని పలికిరి.

ఈ కేసులో మహాత్మ గాంధిగారిని సాక్షిగా యిచ్చుటకు రప్పించుట అనావశ్యకమని తలచుచున్నారు అని నిర్ణయ మొసంగిరి.

శ్రీ రామజోగరావుగారు లిఖిత పూర్వకమగు వాఙ్మూలమును చదువుచు భగవంతుని దృష్టిచేయుండు మానవులెల్లరును సమములని ప్రకృతిమాత తప్ప మానవ మాత్రునకు శాసనాధికారము లేదనియు అందుచే ఈ ప్రభుత్వమును నిజప్రభుత్వముగా గమనించుట లేదనియు అహింసాపూర్వకంగా చేసి తాము నిర్దోషులమని చెప్పుట న్యాయమనియు బలికిరి.

తీర్పు

పిదప మేజస్ట్రేటుగారు తీర్పు చెప్పుచు ౧౪౩ ఐ. పి. సి క్రింద ౧ నెలలు ౧౦ మంది పదుగురు ముద్దాయిలకు ౩ మాసముల కఠినశిక్షయును శ్రీ బులుసు రామజోగరావుగారికి ఐ. పి. సి. ౧౧ సెక్షను క్రింద ౬ మాసముల కఠినశిక్షయు విధించిరి.

ముద్దాయిలు తామే తరగతియందు చేర్పబడిరో తెలిసికొన గోరగ తాను ముద్దాయిల అందరను విచారించి తెలిపికొంటి మనియు ఉత్తరువులందు వ్రాసెద మనియు తెల్పిరి. ముద్దాయిలు ప్రకటనము జేయుటకు మేజస్ట్రేటుగారను మతి నొసంగిరి. డిస్ట్రిక్టు శ్రీ ఆ. కృష్ణస్వామి గారు కోర్టునందుండిరి.

నెల్లూరి నాయకుల శిక్షలు

మూడేసి నెలలు కఠిన శిక్షలు

జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత రామమూర్తి పుట్టారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, రేబాల సుబ్బరామరెడ్డి, మర్రిపూడి బలరామరెడ్డిగార్ల కేసు విచారణ అయిన కూడలిలో జరిగెను. ॥ కో॥ ౧౪౪, ౧౪౩, ఐ॥ పి॥ కోడ్ సెక్షను క్రింద నేరములు మోపబడెను.

నాయకులు క్షమాపణ మిచ్చుట కొప్పుకొనలేదు. విచారణలో పాల్గొనలేదు. అటుపై వారికి పెరిగిన మూడునెలల కఠినశిక్షయు, ౫౦ రూ॥ల జరిమానాయు విధింపబడెను. జరిమానా చెల్లింపనిచో మరియొక నెల శిక్ష విధించబడినది. వెంటనే పోలీసువారు వారిని నెల్లూరు జైలునకు గొనిపోయిరి. గోపాలరెడ్డిగారిని బి తరగతి ఖైదీలలోను, తక్కిన వారిని సి తరగతి ఖైదీలలోను చేర్చిరి.

శ్రీయుత రావిపల్లి రామసుబ్బయ్యగారు క్రొత్త అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

మరల 144 వ సెక్షను

ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగారి యుత్తరువు

విదేశవస్త్ర బహిష్కరణ ప్రచారము

శిక్షాపాత్రమగుట

శాసనోల్లంఘనోద్యమ సందర్భమున చట్టవిరుద్ధముగ వర్తించుటకును, సాధారణముగ చట్టములను త్రృణీకరించుటకును, విదేశవస్త్రములను బహిష్కరించుటకును, వానిని దహనమొనరించుటకును, సారాయి దుకాణములను పికెట్టింగు చేయుటకును, తత్సంబంధమగు యుద్యమముల కవలంబమగు ప్రచారకార్యమును జరుపుటకు ప్రోత్సాహముకాని బలవంతముకాని యొనరించి, వ్యాపారమును స్తంభింపజేయుటకును, సభలు ఊరేగింపులు ఉపన్యాసములు మున్నగునవి జరుపబడుచున్నవి. జరుపబడుచున్నవని పోలీసువారు నాకు ప్రమాణపూర్వకముగ ఆక్షేపించియున్నందున అట్టిసభలు యూరేగింపులు యుపన్యాసములు మున్నగునవి మదరాసు నగరమున విశేష సామ్రాజ్యముల కష్టాంతరము కలుగజేయుటయేగాక చట్టబద్ధులగు ప్రజల ప్రశాంతజీవనమునకు విఘ్నకరమని స్ఫురించుచున్నను అట్టి సందర్భమున ప్రత్యేకముగ ఒక్కొక్కరికి వేరువేరు నోటీసులను సంపుట కవకాశముగాని సమయముకాని లేనందున అట్టిసభలు యూరేగింపులు యుపన్యాసములు వారివారి మనను జరుప ప్రబోధించుట, లేక సభను యుద్యమములనెల్ల సానుభూతిపహించి దుకాణములను మూయుట, విదేశవస్త్ర బహిష్కరణ ప్రబోధముగాని బహిరంగ ప్రదేశములందు దహనముగాని కావించుట సారా దుకాణములవద్ద పికెట్టింగుచేయుట, అట్టివిషయముల విషయమున కరపత్రములను అచ్చువేయుట ప్రకటించుట పంచిపెట్టుట మున్నగునవి క్రిమినలు ప్రొసీజరుకోడు ౧౪౪ చట్టము ప్రకారం ౯-౫-౩౦ తేది లగాయతు ౨ నెలలవరకు మదరాసునగరమున నిషేధింపబడినవి కావున ప్రజా సామాన్యము పైవిషయములందు సంబంధము కలుగజేసికొనరాదు, అని శాసింపబడియున్నది.

(౯ వ పేజి చూడుడు)

బొంబాయి రాష్ట్ర సత్యాగ్రహము

అరెస్టులు: శిక్షలు, బహిష్కరణము, నాయకుల సభలు

బొంబాయిలో గలభా

పోలీసుల కాల్పులు—[illegible] మందికి గాయములు తగులుట

డిప్యూటీ కమీషనర్ గాయపడుట

సోమవారము రాత్రి [illegible] గంటలకు మహమ్మదీయ శ్రేణియగు బెండీ బజారులో పోలీసులకును మహమ్మదీయులకును పోట్లాట జరిగెను ౨౦౦౦ ప్రజలపై పోలీసులు కాల్చిరి [illegible] మందికి దెబ్బలు తగిలెను. బజారులో రెండురోడ్లు గలసిన్న వీధియందు ఒక యూరోపియను సార్జెంటు పోవుచుండగా వానిపక్క ఒక మహమ్మదీయుని బాలుని కొరగెనట. అందుపై ఆ మహమ్మదీయుడు దానిపై కోపగించి సార్జెంటు ఆ మహమ్మదీయుని వెంట నంటి తరిమి వాని వెంపమీద కొట్టెను. అందుపై ప్రజాసమూహము చేరి సార్జెంటుపై రాళ్లు వేయుసాగిరి తన ప్రాణహాని యగునేమోయని సార్జెంటు జనులపై కాల్చెనని కొందరనుచున్నారు ఎట్లయిననేమి పోలీసులు స్థలమునకు చాలమంది వచ్చెను. అంత గందరగోళము చేయుచున్న ప్రజా సమూహము వారిపై రాళ్లు రువ్విరి. అంత పోలీసు ప్రజల కాల్చ మొదలిడిరి. ఎంతమందికి దెబ్బలు తగిలినవి తెలియకున్నవి దెబ్బలు తగిలిన పోలీసులలో పోలీసు డిప్యూటీ కమీషనర్ [illegible] గారు గూడ గలరు, ఇప్పుడు [illegible] తగిలిన వారు [illegible] మంది ఆసుపత్రిలో నున్నారు

బొంబాయి పోలీసు ఉద్యోగస్థుని బర్తరఫు చేయుట

కోర్టు విచారణ లేకుండ బర్తరఫు చేయబడెను

[illegible] పోలీసు స్టేషనులో సార్జెంటుగా నున్న [illegible] అను నతడు తన [illegible] ఒకడు వీధిలో కొట్టినందులకు అతనిని దెబ్బలు కొట్టి హింసించి యుండెను. అందుచే [illegible] గుంపుగా చేరి [illegible] కొల్పుచుండెను.

దాని కంతకును కారణ భూతుడైన యా పోలీసు ఉద్యోగస్థునిపై నేరారోపణ [illegible] విచారించకుండ అతనిని అధికారులు బర్తరఫు చేసినట్లుగా తెలియుచున్నది, [illegible] నుండి యితడు బలవంతముగా [illegible] తీసికొనుచుండినట్లుగా ౧౯౩౦ ఫిబ్రవరి, మార్చి నెలలలో నేరారోపణ చేయబడెను. ఇందు కొరకు గూడ కేసువిచారణ జరుగలేదు.

శ్రీయుత మణిలాల్ గాంధి మున్నగువారిని నాసిక్ జైలుకు మార్చుట

శ్రీయుత మణిలాల్ గాంధి [illegible] సోహరబ్ వాడ్లవాలా గార్లను నిన్న బొంబాయికి గొనివచ్చిరి [illegible] వారిని దాదర్ జైలులో నుంచి తరువాత [illegible] రులో నాసిక్ జైలుకు గొనిపోయిరి

సంయుక్త రాష్ట్రములు

మీరట్‌లో గరళ సెక్షను

మహమ్మదీయుల మొహరం పండుగ జర్గుచు జరుగుటచే మీరట్ నగరములో పదిరోజులవరకు గరళ సెక్షను అమలు పరుప బడినట్లు తెలియుచున్నది.

భగల్పూర్ జిల్లాలో గరళ సెక్షను

బెహారు సంస్థాన [illegible] భగల్పూర్ జిల్లాలో పన్ను లెక్కవ చేయుటచే ఆ యొక్క—

వపన్ను ను చెల్లించకుండుటకు గాను ఆందోళన జరుగుచున్నది. అందుచే పై జిల్లాలో నెచ్చట ను బహిరంగ సభలు జరుపకుండ గరళ సెక్షను ప్రయోగింపబడెను [illegible] వ తేది వరకు ఈ సెక్షను అమలులో నుండును

వంగ రాష్ట్రము

కరపత్రములను నిషేధించుట

"సత్యాగ్రహ గాన్" (సత్యాగ్రహపు పాటలు) అను హిందీ కరపత్రమును, "బెంగాల్ యువబంధుగణ్" (వంగీయ యువకమిత్రులు) అను బెంగాలీ కరపత్రమును రాజద్రోహకరము అను కారణమున బెంగాల్ ప్రభుత్వమువారు వీనిని రెంటిని నిషేధించిరి,

కరాచినుండి ఒకదళము దర్శనకు బయలు దేరుట

వారిని వేలకొలది స్త్రీజనులు వీడ్కొల్పుట

ప్రొఫెసరు [illegible] మారివాలాగారి నాయకత్వము క్రింద [illegible] మంది వాలంటీరులు నిన్న రాత్రి రైలులో కరాచీనుండి దర్శనకు బయలుదేరిరి. వేలకొలది ప్రజలు కరాచీ రైలు స్టేషనుకువచ్చి జయజయధ్వానముతో వారిని సాగనంపిరి నిన్న సాయంకాలము యీ వాలంటీరులను పట్టణమునందు ఊరేగించిరి వారికి పుష్పమాలలను వేసిరి పిమ్మట గొప్ప బహిరంగసభ జరిగినది సింధు కళాశాలలో బి. ఎ తరగతి విద్యార్థి యైన బి మొత్వాని గారును లక్ష్మీచందు (శికార్పూరు) గారును గూడ వాలంటీరులలో నుండిరి చాలమంది స్త్రీలు గూడ వచ్చి వాలంటీరుల ఫాలములందు కుంకుమతో బొట్టుపెట్టి ఆశీర్వదించిరి.

వడాలా కొఠారు లవద్ద సత్యాగ్రహము

వరాలీలో నిర్బంధమునందున్న వారు సత్యాగ్రహ మొనరించుట

వారికిపుడు సరియైన ఆహార మియ్యబడు చుండుట

వడాలా మున్నగు స్థలములలో అరెస్టుచేయబడి వరాలీలో నిర్బంధమునందుంచబడిన వాలంటీరులు మున్నగువారికి ఆహారము నియ్యకపోవుటచే వారిలో ౧౩౦ మంది సత్యాగ్రహ మొనరించుటకు నిశ్చయించిరి అందువలన నిన్న సాయంకాలము వారందరును తమ సంచులను పట్టుకొని వెలుపలకు వచ్చి ఆవరణలో కూర్చుండిరి. వారిని లాటీలతో కొట్టినను వారిపైని తుపాకులను కాల్చినను వారు గూడ చలింపలేదు ఈ రీతిగా ఒక గంటసేపువారట్లు కూర్చుండిరి అందువలన టెలిఫోను ద్వారా ౧౦౦ సంభాషణలు జరిగిన పిమ్మట వారికి సరియైన ఆహారమియ్యబడెను. ఆటు పిమ్మట వారందరును మరల లోనికి పోయిరి.

వడాలాలో సత్యాగ్రహము

వడాలా కొఠారులవద్ద మరల నింకను సత్యాగ్రహము ప్రారంభింపబడలేదుగాని ౧–౬–౩౦ ఆదివారమునాడు అచట గొప్పయెత్తున సమిష్టి సత్యాగ్రహము జరుపబడునని తెలియుచున్నది. ఇదివరకు రెండు సారులును అచట జరుపబడిన సత్యాగ్రహముకంటె యీసారి చాల తీవ్రముగా జరుపబడునని గూడ తెలియుచున్నది.

కరాచీలో పికెటింగు

స్త్రీ వాలంటీర్లు విదేశవస్త్ర దుకాణముల వద్ద పికెటింగు సల్పుట

ఇంతకు ముందు ప్రమాణము చేసిన వాల్లవిదేశవస్త్రముల దుకాణముల వారును ఆ దుకాణ విడచ్చకు విదేశ వస్త్రములను తెప్పించమని

[illegible] శ్రీ [illegible] ఆ [illegible] వద్దను పికెటింగు జరిపించ బడెను పికెటింగు కార్యక్రమ మంతయు శ్రీమతి [illegible] పార్వతీ దేవిగార్ల నాయకత్వముక్రింద జరుగుచున్నది ఈ వాలంటీర్లు శ్రీమతి పార్వతీ దేవ్యాది, సుందరీబాయి సామాబాయి, [illegible] బాయిగార్ల నాయకత్వము క్రింద నాలుగు దళములుగా రోజూ పికెటింగు సాగించుచున్నారు ఉదయపుటూట ఒక్కొక్క దళము నాలుగు గంటలసేపు పికెటింగు సలుపుచుండిరి.

అభ్యంకరుగారి నిర్బంధము— హరతాళము

అభ్యంకరుగారి నిర్బంధము ననుసరించి నిన్న టిదినము నాగపూరు వాస్తవ్యులు సంపూర్ణముగ హరతాళము జరిపిరి అభ్యంకరుగారి చిత్రపటము నూరేగింపుతో నగరవీధులందు తీసికొని పోయిరి, సాయంకాలము సేఠ్ పూనమచందు గారి అధ్యక్షతను ఒకసభ జరిగెను డాక్టరు చోల్కరు, ధవాలి ధర్మాధికారి, పండిత సుందరలాలుగార్లు ఉద్యమమును బలపరుప వలయుననియు విదేశవస్త్రములను సరకులను బహిష్కరించ వలయుననియు ఉపన్యసించిరి

మీరటులో జాతీయ పతాక సత్యాగ్రహము

పోలీసువారు జాతీయ పతాకమును తీసికొనుటచే ౧౦ మంది వాలంటీరులు దినమంతయు పోలీసు స్టేషను ఎదుటనే కూర్చొని యుండిరి జాతీయపతాక మిచ్చిన గాని పోమనిరి సాయంకాలము పోలీసువారు పతాకమును తిరిగి ఇచ్చిరి పిమ్మట పౌరసభ జరిగెను వాలంటీరులను అభినందించుచు పలువు రుపన్యసించిరి రెండు బంగారు ఉంగరములను వేలము వేయగా ౨౦౦ రూప్యములు వచ్చినవి ఈ మొత్తము సత్యాగ్రహనిధి కివ్వబడెను

మొహారం ఉత్సవముల సందర్భమున మీరటు నగరమున గరళ సెక్షను ౧౦ దినములు అమలునం దుంచబడినది

ఉద్యమమునందు పాల్గొను విద్యార్థుల తండ్రులు బాండుల నివ్వవలెను

బహిష్కరణోద్యమమునందును ఉత్సవములందును పికెటింగునందును తమ బాలుర పాల్గొనకుండునట్లు తండ్రులు బాండుల నివ్వవలయునని పబ్లిక్ ఇన్‌స్పెక్టరు డైరక్టరుగారొక సర్క్యులరును ప్రకటించిరి

జైనుల సానుభూతి

మిల్లు ఏజంటు సేఠ్ కస్తూరిభాయి లల్లుభాయిగారి అధ్యక్షతను జైనుల సభ జరిగినది జైనులందరు ఖద్దరే ధరించవలయు ననియు ఖద్దరు దొరకనచో స్వదేశి మిల్లుగుడ్డలను ధరించ వలయుననియు తీర్మానము లంగీకరింపబడెను. ఈ నగరమునందు విదేశ బట్టల వర్తకము జరుపు వారందరు జైనులు అగుటచే ఈ తీర్మానము మిగుల ముఖ్యమైనది

స్త్రీల సత్యాగ్రహము

శ్రీమతి లీలావతి మున్షీగారు వడాలా కొఠారులకడ సత్యాగ్రహము జరుప బోవుట

ఇప్పుడు చెరసాలలో శిక్ష ననుభవించుచున్న న్యాయవాది ప్రముఖుడగు శ్రీయుత కె యం మున్షీగారి భార్య శ్రీమతి లీలావతి మున్షీ గారు రేపు ౧–౬–౩౦ ఆదివారమునాడు కొంతమంది స్త్రీ వాలంటీర్లతో వడాలా ఉప్పు కొఠారులకు వెళ్లదలచిరి తమ పోవుటయందు, ధర్మలను పోలీసువారు నిర్దయముగా దండించుచున్న సమయమున స్త్రీలు పైనుండి చూచుచు ఊరకుండ జాలరు అని యీమె స్త్రీలకడకు ని ఒక విజ్ఞప్తి పంపెను

శాసన సభలను డి రాజీనామాలు

బొంబాయి శాసన సభ్యులగు శ్రీయుత [illegible] యసింగ్ పహిలా జగావును, భారత శాసన సభ సభ్యులగు శ్రీయుత లాల్‌చంద్ నవ్‌లాయ్ గారును తమ శాసన సభల సభ్యత్వమునకు రాజీనామా లిచ్చిరి.

స్థానిక వార్తలు

చన్నబసవేశ్వరుడు మహమ్మదీయుడా?

కిద్వార్ చెన్న బసవేశ్వరుడు మహమ్మదీయుడా? సర్వశి [illegible] అను గ్రంథము ఎటువంటి గ్రంథము అను విషయముపై దేవిడీ [illegible] లలో ౩ దివసములనుండి ఉపన్యాసములు [illegible] బడుచున్నవి.

నవాబు సాలార్ జంగుగారు

నవాబు సాలార్జంగు బహద్దర్ గారు [illegible] ౩౦ నుండి హైదరాబాదునకు విచ్చేశిరి

మిలిటరీ ఏర్పాట్లు

నిజాము మిలిటరీ ౧ వ మొహారం నుండి ౧౨ వ మొహారం వరకు ఏ సమయమున అవసరమునచ్చిన అప్పుడు సిద్ధముగా నుండునటుల ఏర్పాటు చేయబడెనని "సహీఫా" పత్రిక వ్రాయుచున్నది

ప్లేగు

హైదరాబాదునందు ప్రస్తుతము ప్లేగువ్యాధి లేదని తహశీల్ [illegible] గారు తెలుపుచున్నారు

వాయు విమానములు

సికింద్రాబాదు, హైదరాబాదులందు ప్రస్తుతము వాయు విమానములు తిరుగుచున్నవి. ప్రజలెల్లరును టిక్కెట్లు కొని ఈ విమానమునందెక్కి తిరుగగలరు.

సర్ కృష్ణప్రసాదుగారు

మన శాసన మహాధ్యక్షులగు మహారాజా సర్ కృష్ణప్రసాదు బహద్దర్ గారు నిన్నటి దినమున హైదరాబాదునకు వచ్చి చేరిరి

భగవద్గీత

[illegible] తేదులందు శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయ మందిరమున "భగవద్గీత" అను విషయముపై ఉపన్యాసములు జరిగెను

శ్రీ కొఠారిగారి సందేశము

దేశీయ సంస్థానముల సభ నిర్వాహకులుగా పనిచేయు శ్రీయుత మణిలాల్ కొఠారి గారు సబర్మతి జైలు నుండి [illegible] గారి ద్వారా హైదరాబాదు ప్రజలకు పంపిన సందేశము —

ప్రస్తుత భారత స్వాతంత్ర్య యుద్ధము బ్రిటిషు హిందూస్థానము [illegible] సంస్థానములందు [illegible] చేయుచు, [illegible] సందేశము

అంజుమన్ తరక్కీ హైదరాబాదు

అంజుమన్ బహిరంగ [illegible] (Private) వ్యవస్థ అనియు, దీని ముఖ్యోద్దేశము సాంఘిక విద్యా విషయక ఉద్ధరణమనియు, ఇది బహిరంగమైన వ్యవస్థ కానందువలన దీని సమాచారములను [illegible] పత్రికల కెప్పుడును తెలిపియుండలేదనియు అంజుమన్ కార్యముల ప్రచారము [illegible] రహస్యమేమియు లేదనియు, అంజుమన్ [illegible] తెలుసుకొనవలయును, వారి [illegible] పత్రికయగు అన్వర్ (Onward) చూడ వచ్చునని మాకు తెలియజేసినారు

[[illegible] పత్రిక [illegible] 'onward' పత్రికను (Exchange) కై పంపిన దానియందలి విషయములను వ్రాయగలము అంత విషయమై మాకు తెలుసుకొనుటకు అంత అతురత లేదు.]

గోలకొండ పత్రిక
ప్రజోత్పత్తి నామ సంవత్సర జ్యేష్ఠ శు॥
బుధవారము

యవరికి వారే! యమునా తీరే!!!

ప్రస్తుతము మన దేశముయొక్క రాజకీయములను కొంచెము పరిశీలింతము. ఇప్పుడు మనము ఒక ప్రత్యేక శె న్నగారు హిందూదేశము విూద వత చూపాల్గొంటునందు ఉపన్యాసము లిచ్చుట గాంచు చున్నాము. వారు ఎప్పుడు కంటనీళ్లు తుడుచు మాటలు మాట్లాడి హిందువుల రవుండు బల్ల సభ (Round table Conference) కు రప్పింపవలయునని చాలకష్టపడుచున్నారు. పాపము వారికి ఒక విపరీతపు సహాయ కార్యదర్శి దొరికినాడు వారు పూర్వ మొకప్పుడు హిందూదేశమును స్వాప అవ్యావహ్యముగా మాట్లాడి "అయ్యో నా కుక్క వచ్చింది అవ్యసనములో అట్లు మాట్లాడినాను" అని చెప్పిరి. తరువాత నిన్న ప్రభువుల సభలో కొంచె మెచ్చుతక్కువగా అట్లు మాట్లాడి శె న్నగారి ప్రయత్నములకు తీరని నష్టము ను గలుగజేసిరి. ఇది ఇట్లుండ ఇండిపెండెంటు లేబరుపక్షము వారు, హిందూ దేశములో జరుగుచున్న అక్రమకార్య ముల కన్నిటికి నీవే కారణమవు, కాబ ట్టి నీజీతమును తగ్గించెదము అని వెన్న గారిని భయపెట్టుచున్నారు, వారికి అంతలి (Opposite Party) వారు అంగాకశరవొప్పు ఏదియేమైనను లేబరు పార్టీవారు నాయకత్వమునకు రాగానే మ్యాంచెస్టరు దెబ్బ సాగక పోవుచున్నది. వారు హిందువులకు చాల పక్షపాతమును జూపుచున్నారు కాబట్టి ఇక గట్టిచేయవలెను. శీఘ్రముగనే భారతదేశములో కాంగ్రెసు సంఘముల నన్నిటిని అణచి వేయవలసినది అని ఘోషించుచున్నారు యీ రెండు పక్షములవారికి సమా ధానము చెప్పుటకు వెన్నగారు ఎంత కష్టపడుచుండవలయునో

మన వైస్రాయిగారు హైందవు లన్న నాకు మిక్కిలి ప్రీతి. కొండుకే బిల్ కాన్ఫరెన్సు అక్టోబర్ నెలలో ఇం గ్లండులో జరుగును విూరందరు అక్క డికేంచేసి మీకష్టనిష్ఠురములు వెల్లడిచే సి నిని వాటిని నివ్వాణ సికొన వలసిన దని వారొక ప్రకటన నడుపుచు న్నారు. ఇంకొక ప్రకటన ఈదేశము లోని అరాచకమంతయు పోవలసినది. ఇట్లుండిన వ్యక్తి స్వాతంత్ర్యమునకు చాల లోటుకలుగును. ఆర్డినెన్సులు మీద ఆర్డినెన్సుల నిచ్చుచున్నారు. అందు కు చిన్నదే ప్రెస్ ఆర్డినెన్సు బయలుదే రినది ఇదిప్రకసంగతి.

మన హైందవులలో మితవాదులు "అయ్యో కాంగ్రెసువారు చేయు కృషి దేశమును నాశనముచేయును. కాని ఇ ప్పుడు సర్కారువారు అవలంబించు పద్ధ తి చాలవిమర్శనీయమైనది. కాబట్టి వా రట్లు చేయకూడదని విలపించు చున్నా రు. పైగా "త్వరలోనే సైమన్ కమి షన్ రిపోర్టువచ్చును. అందులో మన హైందవుల కనుకూలమైన Recommendations చాల ఉండును తదనంతర ము రవుండు టేబిల్ కాన్ఫరెన్సు జరు గును. అందులో మనకు స్వామాజ్య ప్రతిపత్తి దొరకగలదు కాబట్టి మన మందరము ను సహకరించి పని చేయవల యునని వారు ప్రోత్సాహముల విమర్శిం చుచున్నారు.

గాంధిగారు కృష్ణ జన్మస్థానమున కూర్చొని "మా చిన్న పత్రికకు" అని జాబులు వ్రాయుచున్నారు. "శత్రు ఫలే" అన్నట్లు తాను ఆ లోకము కృష్ణ పడి మొలకెత్తుచున్న బలమును ఇప్పు డు జయిలులో మేతపాలను త్రావిపోయి సబలములను సరిగ పెంచుకొనుచున్నా రు. పైగా వారితో సెవరైన పత్రికా ప్రతినిధులు సమాధాన షరతుల నడిగిన "నా పదకొండు ప్రశ్నల జ్ఞాపకముంచు కొనుడు" అందులో ఈ పదు షరతుల [(ప.గా) ఇవి ఇంతకుముందు సంచికలో తెలియబరచి యున్నాము] ముఖ్యము గా నిప్పుడు పూర్తి జేయుడు' అని చి న్నగ పలుకుచున్నారు

కాంగ్రెసు వర్కింగు కమిటీ వారా! ఏరు జయిలుకు పోయిన వారిని అభినం దించుచున్నారు దెబ్బలు తిన్నవారిని శ్లాఘించు చున్నారు. వైస్రాయిగారి ఆర్డినెన్సులకు ప్రత్యుత్తరముగా జాతీయ పత్రిక నాపనున్నారు. పైగా ఇప్పుడు ఇంక ఉప్పు సత్యాగ్రహమును చాలించి దేశమును పన్నుల నిరాకరణకు సిద్ధ ము చేయవలయునని ప్రబోధించుచు న్నారు.

మరియు ఇట్టి సన్నివేశము చూచి వర్తకులు వైస్రాయిగారి సభలో ఒక విజ్ఞాపనను పంపుకొన్నారు. అందులో మీరు హైందవుల కరుణతో చూడ వలసినది గాంధిగారి షరతుల నొప్పు కొని ఏమంత నష్టము లేదు. అందరు రాజీ షరతుల మీద పోవలసినది. గాంధీగారు లేనిచో రవుండు టేబిలు కాన్ఫరెన్సు విజయము నొందదు" అని మొరపెట్టుకొనుచున్నారు,

ఇది యంతయు చూచిన "యెవరికి వారే యమునా తీరే" అని ఎవరికి చెల్లడిగాదు? ఇట్టిస్థితిలో వీరందరు రాజీమార్గములో (Mutual understanding) పోయిన ఎంత బాగుండును! భగవంతుడు వీరల సుందర రాజీ మా ర్గములో నడిపి ప్రస్తుత స్థితిని తొలగిం చుగాక! !

యంత్ర శాసనములు

మన రాష్ట్రమున ఇన్ని సంవత్సర ములకు ఇప్పుడు యంత్రపు చట్టము వ చ్చుట కూలీల అదృష్టమనియే చెప్ప వచ్చును. మేము యీ యంత్ర చట్ట ము రాకముందు మన రాష్ట్రమున జరుగు సంగతుల జూచి చాల చింతిం చుచుంటిమి. అయితే ఇప్పటితో నీ ఘోష కొంతవరకు ఆగిపోవునని సం తసించుచున్నాము.

ఇట్టి స్థితిలో మేము మరి కొన్ని విషయములను మా సర్కారు వారికి మన్నవిచి సాహసించుచున్నాము మన ముఖ్య పట్టణమున ప్రజల సౌకర్యార్థ ము ఎక్కువగా పని జరుగుచున్నది. అందులకు అందరును సంతసింప వలసి నదే! కాని ఈ పని జరుగుటలో ఒక లోపమున్నది. పని తొందరగా జరగ వలయునన్న కుతూహలముచేతనో లేక కూలీల కొరవలనో ఈ పట్టణములో ముఖ్యముగా వెన్నెల కాలములో రా త్రులందుగూడ పని జరుగుచున్నది. ఇందుచే పాపము నేమియు నెరుగని (Innocent) కూలీల ఆరోగ్య మునకు ఎంతనష్టము కలుగునో మేము విన్నవించుకొనుట అనవసరము. కా బట్టి సర్కారువారు తక్షణమే ఈ దు రాచారమును మాన్పెదరని నమ్ముచు న్నాము.

రెండవదేమన మన రాష్ట్రమున భగవత్కృపచేత ఎండలు బహు తీక్ష ణముగా నుండును అట్టి స్థితిలో మధ్యా హ్నము ౧౨ గంటలు మొదలు ౩ గం టల లోపల బయటికి వచ్చిన ఎండ దెబ్బ (Sunstroke) తగిలి మరణించుట కూడ తరుచుగా జరుగుచుం డును. ఇట్టి స్థితిలో కూలీలు సామా న్యముగా పగలు ౧౨ గంటలు విరామ ములేకయే పని చేయుచుందురని చెప్ప వచ్చును. కాబట్టి అందువలన మను ష్యులైన ఆ కూలీలకు ఆ ఎర్రటిఎండ లో పనిచేయుటకు ఎంతకష్టముగా నుం డునో మనమే ఊహించుకొనవచ్చును. కాబట్టి వారిమీద కనికరించి తక్షణమే వారికి ౧౨ గంటలు మొదలు ౩ గంటల వరకు విరామము యిచ్చునట్లు చట్టముచేసిన మన రాష్ట్ర మందంతయు పనిచేయుచున్న కూలీల కు ఎంతయో మేలు చేసినట్లగును. సర్కారువారు తక్షణమే యీ విష యమై ఆలోచించి తగు చర్యను తీస కొనిరెదరని నమ్ముచున్నాము. ఇంకే మైన కష్టములున్న మా కూలీ సోదరుల పక్షమున మనముందు తెలుపుకొన గలరు. మా కూలీ క్షేమము సోదరులు కూడ వారి కష్టముల మాకు వ్రా యుదురని నమ్ముచున్నాము.

విక్టోరియల్ హైదరాబాదు

యస్ శాయన్ గారు తిని సంపాదకత్వ ముక్రింద ప్రకటింపబడు ఆంధ్ర దె క్కన్ స్టార్ పత్రికకు తిరిగి ఇంకను సం బంధము లేదనియు వ్రాసియున్నారు.

[ఇంతవరకు దెక్కన్ స్టార్ పత్రికకు తగు నష్టము కలుగునని యనుకొందుము. ఈ నష్టము త్వరలోనే తొలగునని నమ్ముచున్నాము

గో. సం.]

రాజ కుమారులు

రాజకుమారులు త్వరలోనే హైదరాబాదు నకు రానున్నారని తెలియుచున్నది

చావులు

నవాబు మహారాజ్ జంగ్ బహద్దరు గారు మరణించిరి

మహారాజ కిషన్ పర్షాదు బహద్దరు వారి భార్యగారు కాలధర్మము నొందిరి

ప్రొఫెసర్ డీస్

ప్రొఫెసర్ డీసుగారు నిజాం కాలేజీలో చేసిన ఉపన్యాసమునకు ౧౦౦ రూపాయలు (కల్దారు) బహుమానము నొసగిరి వీరు కిలకత్తానుండి అరుదెంచిన ప్రొఫెసరు

రాకపోకలు

టి. జె. టాస్కర్ గారు హైదరాబాదునకు వచ్చిరి

రాయ్ జగ్ మోహన్ లాల్ గారు హైదరా బాదున కరుదెంచి అప్పుడే తన పదవిని స్వీక రించిరి

డాక్టరు పి. రంగారెడ్డిగారు

డాక్టరు పి రంగారెడ్డిగారికి నెలకు ౨౦౦ రూపాయల జీతము నిచ్చునట్లుగా ఉత్తరవు చేసిరి. వీరు డాక్టరు షహగల్ గారు సెలవు తీసికొని యుండుటచే వారి స్థానమున నియ మింపబడిరి

సవరణలు

ఇంతకుముందటి సంచికలో వ్యవసాయశాఖ కు నిచ్చిన మొత్తములు అని వ్రాసియుంటిమి. అది ఆపాశి (Irrigation) శాఖవారు ఇచ్చి నట్లుగా చదువుకొనవలసినది

ఆ సమాచారము క్రింద వ్రాసిన, పరీక్షను అను శీర్షికక్రింద వ్రాసిన విద్యార్థి వేతనములు ఉస్మానియా యూనివర్ సిటీ ఛాన్సలర్ గారి చే నిర్ణయబడినవి చదువుకొనవలసినది

ఉస్మానియా యూనివర్ సిటీ కాలేజి

ఈ కాలేజికి సామగ్రి కొనుటకు ౭౫౦౦ రూపాయల సర్కారువారు మంజూరి చేసిరి.

హిందూ దేశ వార్తలు

శ్రీమతి మిస్సుబెను పటేల్ గారు

పూర్వకులకు విజ్ఞప్తి

శ్రీయుత కేటు రణఛోడులాల్ గారి నాయకత్వము క్రింద అహమదాబాదు నుండి ధర్శనకు బయలు దేరిన ౧౧ మంది వాలంటీరులను బిలాపారి రైలు స్టేషనులో అరెస్టు చేసిరి. ధర్శన కోటా యొద్ద సత్యాగ్రహమును జరుప వలెనని నిశ్చయించిన మొదటి అబ్బాస్ తయ్యబ్జి సాహెబు యిమామ్ సాహెబు సాహెబు గార్లు మున్నగు మహాత్మ్యులు ప్రముఖ నేతలు ధర్శనకు ...

... వాలంటీరులను పంపవలసిన బాధ్యత విధులను ... రాష్ట్రమువారే వహింపవలసి యున్నది ... వాలంటీరులు మాత్రమే ధర్శనకు రావలెను. దారిలో పోలీసువారు వాలంటీరుల నెదిరించినచో వాలంటీరులు సత్యాగ్రహమునవలంబింపవలెను. అని శ్రీయుత వల్లభాయి పటేలుగారి కుమార్తెయగు శ్రీమతి మణిబెను గారు ప్రకటించిరి.

లక్నోలో మిలిటరీ

గుంపు దెబ్బలు-ఒకడు చచ్చెను

నగరము భయాకులముగ నున్నది

